
www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం | 11 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08





## రూ.1.50కోట్లతో జంక్షన్ల అభివృద్ధి

మహనీయుల విగ్రహాల ఏర్పాటు

బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో జంక్షన్ల అభివృద్ధి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

2





# తెగిన పేరూరు వంతెన

నిలిచిన రాకపోకలు

పునరుద్ధరణకు అంచనాలు రెడీ చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెగిపోయిన హాలియా మండలం, పేరూరు వంతెన తాత్కాలిక పునరుద్ధరణకు అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో కలిసి పేరూరు గ్రామ శివారులో తెగిపోయిన వంతెనను పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు, గ్రామస్తులతో వివరాలను అడిగి తెలుసుకున్న తర్వాత కలెక్టర్ మాట్లాడుతూ వంతెన తెగిపోవడం వల్ల ప్రజల రవాణాకు, రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టాలని, ఇందులో భాగంగా పేరూరు వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించాలని, అలాగే శాశ్వత ప్రాతిపదికన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్అండ్ బి అధికారులను ఆదేశించారు. కాగా 40 సంవత్సరాలకు పూర్వం నిర్మించిన ఈ వెస్టడ్ కాజ్ వే పై అటువైపు నుండి మదారిగూడెం, ఇటువైపు పేరూరు గ్రామాలను కలుపుతుంది. అయితే ..మిగతా 2లో

## అలుగులో దంపతుల గల్లంతు





15 మంది ఎస్డిఆర్ఎఫ్ సభ్యుల బృందం గాలింపు

కాజ్ వేలపై అప్రమత్తత అవసరం

కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : వర్షాలు కారణంగా చెరువులు, వాగులు నిండి లో లెవెల్ కాజ్ వేలపై, రహదారులపై పొంగి ప్రవహిస్తున్న నీటి ప్రవాహం వైపు ప్రజలు వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి చేశారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం కిష్టారం గ్రామం నుండి అంబటాపుర్ వెళ్ళే దారిలో ..మిగతా 2లో

## గ్యారంటీలు పేపర్లోనే ఆచరణలో జీరో !

బీసీ బిల్లు రాజకీయ డ్రామా

ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం

చిత్తశుద్ధి ఉంటే బీసీలకు న్యాయం చెయ్ రేవంత్!

రేగాకాంతారావు సవాలు



భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి : తెలంగాణ ప్రజలు తుపాకి రాముడు మాటలు విని ఇప్పుడు చేదు అనుభవం ఎదుర్కొంటున్నారని, ఆ పాపం అంతా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం మణుగూరు ..మిగతా 2లో

## తెగిన పేరూరు వంతెన

మొదటి పేజీ తరువాయి...

చుట్టుపక్కల ఉన్న ఏడేనిమిది గ్రామాల ప్రజలు కూడా ఈ వంతెన తెగిపోవడం కారణంగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా ,ఆమె స్థానిక శాసనసభ్యులతో కలిసి వంతెనను పరిశీలించి తక్షణ చర్యలకు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం హాలియా తహసిల్దార్ కార్యాలయంలో ఇదే విషయంపై మరోసారి శాసన సభ్యులతో కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాత్కాలిక వంతెనకు తక్షణ చర్యలు చేపట్టాలని శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేందర్, డిఈ సతీష్, ఏఈ సాయిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అలుగులో దంపతుల గల్లంతు

మొదటి పేజీ తరువాయి...

పోతిరెడ్డి చెరువు అలుగు పారి నీటి ప్రవాహంలో గురువారం దంపతులు గల్లంతైన ప్రాంతాన్ని కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు.వర్షాల వలన జడ్చర్ల మండలం అంబరాపురం గ్రామంకు చెందిన తానేం బాలయ్య, రాములమ్మ దంపతులు

కిష్టారం నుంచి అంబటాపూర్ కు నడిచి వెళ్తున్న క్రమంలో పోతిరెడ్డి చెరువు అలుగు పారి ప్రవహించే నీటి ప్రవాహంలో చిక్కుకుని గురువారం సాయంత్రం గల్లంతైనారు.

మార్గమధ్యలో ఉన్న పోతిరెడ్డి చెరువు మూడు సంవత్సరాల అనంతరం అలుగు పారింది. నీళ్లన్నీ కిష్టారం నుంచి అంబటాపూర్ కు వెళ్ళే రోడ్ పైకి వచ్చాయి అలుగు పారుతున్న నీళ్లలో నడిచి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఎస్డిఆర్ఎఫ్ 15 మంది సభ్యుల బృందం వారి కోసం గురువారం నుండి గాలింపు చర్యలు చేపట్టాయి.జిల్లా కలెక్టర్ కిష్టారం నుండి చెరువు ప్రవహించే ప్రాంతం వరకు సుమారు 5 కిలోమీటర్లు బైక్ పై పయనించి ఎస్డిఆర్ఎఫ్ జిల్లా అగ్నిమాపక అధికారి కిశోర్ ఆధ్వర్యంలో చేపట్టిన గాలింపు సహాయ చర్యలను పర్యవేక్షించారు. తానేం బాలయ్య, రాములమ్మ దంపతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. వారికి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయం అందించనున్నట్లు తెలిపారు. కిష్టారం నుండి అంబటాపూర్ వెళ్ళే మార్గమధ్యంలో మంజూరైన రోడ్డు పనులు చేపట్టి లో లెవెల్ కాజ్ వే స్థానం లో హై లెవెల్ కాజ్ వే బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని పంచాయతీ రాజ్ డిఈని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్ ,ఆర్ డిఓ నవీన్, తహశీల్దార్ నరసింహారావు తదితరులు ఉన్నారు.

## ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శించిన కలెక్టర్



**వరంగల్, అక్షిత బ్యూరో:** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి యార్డ్ లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, పత్తి రైతులతో సంభాషించారు. మొక్కజొన్న నాణ్యతను, పత్తి రైతుల లాట్ ధరలను పరిశీలించారు. ఊహించని వర్షాల కారణంగా పత్తి పంట నాణ్యత దెబ్బతిందని, ఈ సమస్య కారణంగా తేమ శాతం 12% నుండి 20%కి పెరిగిందని, పత్తి రైతులు ఎం ఎస్ పి సేకరణను ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు. మార్కెట్ యార్డ్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిసిఐ కార్యకలాపాలు, ఎం ఎస్ పి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

హెల్ప్ డెస్క్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసి రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను తీసుకురావడానికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చలువ పందిళ్ళు వంటి తాత్కాలిక షెడ్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సెక్రటరీ -2, యార్డ్ సిబ్బంది, చాంబర్ ఆఫ్ కామర్స్ పరిశ్రమ సభ్యులు హాజరయ్యారు.

# రూ.1.50కోట్లతో జంక్షన్ల అభివృద్ధి

**మహనీయుల విగ్రహాల ఏర్పాటు**

**బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో జంక్షన్ల అభివృద్ధి**

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** చట్టాలు, హక్కుల కోసం పోరాడిన వారి గురించి భవిష్యత్తరాలకు తెలిసేలా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు రూ.68 కోట్లతో చేపట్టిన 100 ఫీట్ల రహదారి విస్తరణలో భాగంగా మండే మార్కెట్ జంక్షన్, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్లను రూ.1 కోటి 50 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కూడళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి పరిధిలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గత ప్రభుత్వ హయాంలో బీరంగూడ కిష్టారెడ్డిపేట రహదారి విస్తరణ కోసం రూ.68 కోట్లు కేటాయించి.. 100 ఫీట్ల రహదారిగా విస్తరించడం జరిగిందని తెలిపారు.రహదారి పరిధిలోని మండే మార్కెట్, గ్రీన్ ఫీల్డ్ జంక్షన్, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్ల అభివృద్ధికి రూ.1 కోటి 50 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ జంక్షన్ లో శివాజీ విగ్రహం, పటేల్ గూడ డబుల్ బెడ్ రూమ్ జంక్షన్ లో మహాత్మా గాంధీ విగ్రహాలను సొంత నిధులతో ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. త్వరలో ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సింఫనీ కూడలిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ట్రాఫిక్ సీఐ లల్లు నాయక్, అమీన్‌పూర్ తహశీల్దార్, నరసింహ గౌడ్, దేవానంద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు కేంద్రం అడ్డంకులు

**రాజకీయ ఉద్దేశంతోనే అడ్డగింత**

**బీసీ బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలి**

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** బీసీ రిజర్వేషన్ అమలుకోరే బిజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆటంకం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ సమయంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు. అసెంబ్లీ ఆమోదంతో బిల్లును రాష్ట్రపతి, గవర్నర్కు రాష్ట్ర ప్రభుత్వం పంపించిందని అక్కడ బిల్లు ఆమోదించకుండా కేంద్రం కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం తెలిపితే కోర్టుకు వెళ్లే పరిస్థితి ఉండకుండా ఉండేదని చెప్పారు. కులగణన చేసిన తర్వాతనే అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టారని బిసి రిజర్వేషన్ మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో అమలవుతుందన్నారు. బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయంగా అనుకూలంగా ఉంటే జమ్ము కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేశారని, ప్రజా ప్రతినిధుల చట్టం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలే తప్ప ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం పట్టిలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారిని ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికలు జరిపేందుకు ప్రభుత్వానికి ముందు అనేక అవకాశాలున్నాయని, దానిలో ప్రధానంగా సుప్రీంకోర్టుకు వెళ్లడమా, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమా, పాత రిజర్వేషన్ పద్ధతిన ఎన్నికల కు వెళ్లడమా, లేక పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడమా అనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పక్షాల నాయకులను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వాలు లేకపోవడం వల్ల గ్రామాల్లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర నుంచి వచ్చే నిధులు రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి మండల కార్యదర్శి ఎం.రవినాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు గోవర్ధన, కోటిరెడ్డి, అరుణ, నాగేందర్, వారి పాల్గొన్నారు.

# గ్యారంటీలు పేపర్లోనే ఆచరణలో జీరో !

మొదటి పేజీ తరువాయి...



బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. "గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు ప్రజలు మళ్లీ కాంగ్రెస్ ను నమ్మి గోసపడుతున్నారు" అని విమర్శించారు. "ఒక మంత్రి పదవి చేసినా రేవంత్ రెడ్డికి పరిపాలనా అవగాహన ఉండేది. ఇప్పుడు మిగతా మంత్రులు కేవలం నామమాత్రులుగా ఉన్నారు" అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సీనియార్టీ ఉన్నా, పాలనలో దిశా దశలు లేవని మండిపడ్డారు. గురుకులాల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, విద్యార్థులు పురుగులన్నం, నీళ్ల చారుతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ దయనీయ పరిస్థితికి కాంగ్రెస్ పాలన పూర్తిగా బాధ్యత వహించాలి," అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణం కోసం ప్రాణాలను పణంగా పెట్టి అభివృద్ధి సాధించిన కేసీఆర్ నేతృత్వంనే ప్రజల మనసులో నిలిచిపోయిందని అన్నారు. "50 ఏళ్లలో సాధ్యం కాని అభివృద్ధిని కేవలం 10 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించింది," అని చెప్పారు. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల దృష్టి మరల్చడానికి కాంగ్రెస్ రాజకీయంగా వాడుకుందన్నారు. "బీసీ బిల్లు పాస్ అయ్యేలా చిత్తశుద్ధితో ముందుకు రా రేవంత్ రెడ్డి... అప్పుడు నీ మాట నమ్ముతాం," అని రేగా సవాలు విసిరారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీనే శ్రీరామరక్షగా నిలుస్తుందని పేర్కొన్నారు. బీసీ వర్గాల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కుంట లక్ష్మణ్, కుర్రి నాగేశ్వరరావు, పోశం నరసింహారావు, ముత్యం బాబు, ఎడ్ల శ్రీనివాస్, నూకారపు రమేష్, ముద్దంగుల కృష్ణ, వట్టం రాంబాబు, యాదగిరి గౌడ్, అడప అప్పారావు, యూసఫ్ షరీఫ్, గుగ్గిళ్ల సృజన్, వేర్పుల సురేష్, కోటి, మడి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**నాణ్యమైన భోజనం అందించాలి**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు,నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఎస్ఎల్ బీసీ కాలనీలోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు సరిపోయినన్ని నిధులు మంజూరు చేసినప్పటికీ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో



సరైన వసతులు లేని కారణంగా పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులపై కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, లేనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని,భవిష్యత్తులో ఈ సమస్య పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్డీవోలు వారి పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిఖంగా తనిఖీ చేయాలని, ఎక్కడైనా సౌకర్యాలు లోపించినట్లయితే తక్షణమే సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్స్ ద్వారా సౌకర్యాలు కల్పించడమే కాకుండా, భవిష్యత్తులో పొరపాట్లు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్



వెంట నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, తదితరులు ఉన్నారు.

# బిజేపి రిజర్వేషన్లను అడ్డుకోవడం వల్లనే బీసీలకు అన్యాయం రుద్ర కుమార్.

**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని ఏకగ్రీ వంగా తీర్మానం చేసి రాష్ట్రపతికి గవర్నర్ కి ఆమోదం కొరకు పంపారని సీఐ టియు కార్యదర్శి రుద్రకుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం అయన మీడి యాతో మాట్లాడుతూ.

.ఇప్రక్రియ 6 నెలలు అయినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వలనే హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై స్టే ఇచ్చారు అన్నారు.ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ఇవ్వడానికి మాత్రం



రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకున్నారు. ఉన్నత కులాల వారి మీద ఉన్న ప్రేమ బీసీ ల పట్ల లేదనేది అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ ప్రధానినని చెబుతున్న మోడీ బీసీలకు అన్యా యం చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన చర్యలన్నీ తీసుకొని, అన్ని రాజకీయ పార్టీలను, బీసీ సంఘాలను కలుపుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. న్యాయంగా ఇవ్వాల్సిన 42% రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అయన హేచ్చరించారు.

# బీసీల సత్తా చాటుదాం

**నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**ప్రజాసేన పార్టీ అధ్యక్షులు ఆకుల హనుమండ్లు**



**మెట్ పల్లి, అక్షిత ప్రతినిధి :** బీసీల సత్తా చాటే సమయం ఆసన్నమైందని, అందుకు సమిష్టిగా పోరాటం చేయాలని ప్రజాసేన పార్టీ అధ్యక్షులు ఆకుల హనుమండ్లు పిలుపు నిచ్చారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద శుక్రవారం ప్రజాసేన పార్టీ అధ్యక్షులు ఆకుల హనుమండ్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధి కార పార్టీ తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలుపుతూ జాతీయ రహదారిపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆకుల హన్మాండ్లు మాట్లాడుతూ రెడ్డి, రావులు అనాదిగా బీసీ ప్రజలను



మోసం చేస్తూనే వస్తున్నారని, బీసీలను అడ్డం పెట్టుకొని ప్రభుత్వాలు నెలకొల్పి బీసీలను పట్టించు కోవడం లేదని అన్నారు. బీసీ రాజ్యం రావాలంటూ బీసీ ప్రజలు ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలను కలుపుకొని త్వరలో రాజ్యధికారం స్థాపించబో తున్నామని అన్నారు. తీన్మార్ మల్లన్న సారథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీకి ప్రజాసేన పార్టీ తరఫున పూర్తి మద్దతు పలుకుతున్నట్లు ఆకుల హన్మాండ్లు ప్రకటించారు. బీసీ రాజ్యాధికారం నెలకొల్పే దిశగా అడుగులు వేస్తున్నామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయ బావుట ఎగురవేస్తారని హనుమండ్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

# చోరీలకు పాల్పడుతున్న మైనర్‌తో సహా ఇద్దరు అరెస్ట్




**వరంగల్ అక్షిత బ్యూరో** ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల పాల్పడుతున్న ముగ్గురు నిందితుల్లో ఒక మైనర్ తో సహా ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేయగా వీరి నుండి 10గ్రాముల బంగారం, 13వేల రూపాయల నగదు, ఒక ద్విచక్ర వాహనాన్ని ఆత్మ కూర్ పోలీసులు స్వాధీనం చేసినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు, మీడియా సమావేశం వెల్లడించారు.ఈ సమావేశంలో ఆత్మకూరు ఇన్స్ స్పెక్టర్ సంతోష్ పాల్గొన్నారు

# రాజాసింగ్ పై చర్యలు తీసుకోవాలి

**ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివసల్లంను అవమాన పర్చే, కించపర్చే అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లెల్లాహు అలైహివసల్లంను అవమాన పర్చే, కించపర్చే అనుచిత వ్యాఖ్యలు చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక డి ఎస్పీ కె.రాజశేఖర్ రాజుకు జమైతే ఉలేమాయే హింద్ మిర్యాల గూడ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజసింగ్ వ్యాఖ్యల వల్ల ముస్లింల మనోభావాన్ని, మనస్సులను గాయపం చిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఫిర్యాదు చేయడం ఆయన జైలుకు పోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆయనపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కార్యక్రమంలో ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ మగ్దూమ్, నియోజక వర్గం అధ్యక్ష, సహాయ కార్యదర్శులు ముఫ్తి మొహమ్మద్ రియాజ్, మౌలానా మహమ్మద్ జావెద్, ముఫ్తి మొహమ్మద్ నజ్మొద్దీన్, ముఫ్తి మహమ్మద్ ఇస్హాక్ సలీం, రఫీయుద్దీన్, ఆశ్రఫ్, ఉబైద్, మాజీ కౌన్సిలర్ ఎండి.మొయిజ్, ఇలియాస్ ఖాన్, మహమూద్ అలీ, అల్తాఫ్ మస్జీద్ కమిటీ బాధ్యులు ఎంఎ.మతిన్, మహబూబ్అలీ బాబ, అహ్మద్ చావుష్ పాలొ న్నారు. కోరుతూ స్థానిక డిఎస్పీ కె.రాజశేఖర్ రాజుకు జమైతే ఉలేమాయే హింద్ మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజసింగ్ వ్యాఖ్యల వల్ల ముస్లింల మనో భావాన్ని, మనస్సులను గాయపరచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఫిర్యాదు చేయడం ఆయన జైలుకు పోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆయ నపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కార్యక్రమంలో ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడు మౌలానా మొహ మ్మద్ మగ్దూమ్, నియోజకవర్గం అధ్యక్ష, సహాయ కార్యదర్శులు ముఫ్తి మొహమ్మద్ రియాజ్, మౌలానా మహమ్మద్ జావెద్, ముఫ్తి మొహమ్మద్ నజ్మొద్దీన్, ముఫ్తి మహమ్మద్ ఇస్హాక్ సలీం, రఫీయుద్దీన్, ఆశ్రఫ్, ఉబైద్, మాజీ కౌన్సిలర్ ఎండి.మొయిజ్, ఇలియాస్ ఖాన్, మహమూద్ అలీ, అల్తాఫ్ మస్జీద్ కమిటీ బాధ్యులు ఎంఎ.మతిన్, మహబూబ్అలీ బాబ, అహ్మద్ చావుష్ పాల్గొన్నారు.

# ఘనంగా ముత్తినేని వీరయ్య వర్మ జన్మదిన వేడుకలు



**కోదాడ అక్షిత ప్రతినిధి** తెలంగాణా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ముత్తినేని వీరయ్య వర్మ పుట్టినరోజు వేడుకలు కోదాడ పెరక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేశారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేనీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముత్తినేని వీరయ్య వర్మ భవిష్యత్తులొ మరెన్నో పదవులు అధిరోహి ంచాలని మన పెటిక కులంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎల్లపుడు ఆయురారోగ్యాలతో ఉంటూ మన పెటిక కుల ఐక్యతకు అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు ఇట్టి కార్యక్రమంనికి కోదాడ పెటిక హాస్టల్ గౌరవ అధ్యక్షులు పాయిలి కోటయ్య , సూర్యాపేట జిల్లా కోశాధికారి బత్తిని కృష్ణమూర్తి పెరిక హాస్టల్ మాజీ ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్దన్ , కోదాడ పెటిక హాస్టల్ సహాయ కార్యదర్శి వనం నాగేశ్వరరావు కోదాడ నియోజకవర్గ పెటిక కుల అధ్యక్షులు బుడిగెం కిరణ్ కుమార్ , ఆమినాబాద్ మాజీ సర్పంచ్ మూత్తినేని కోటేశ్వర రావు సూర్యాపేట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్ ,వెంకటేశ్వర తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది,

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**దళిత జన సమితి..**



**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** నంగునూరు మండల కేంద్రంలో దళిత జన సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దళిత జన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జయాదగిరి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచి గవర్నర్ సంతకం చేసి రాష్ట్రపతికి పంపాలన్నారు. బీసీల బందుకు దళిత జన సమితి సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుందనీ ఒకవేళ అమలు పరచకపోతే ఉద్యమాన్ని తీవ్రంగా చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు నంగునూర్ మండల్ మాజీ సర్పంచ్ తాళ్లపల్లి వీర గౌడ ళిత జన సమితి సిద్దిపేట జిల్లా మాజీ ఇంచార్జి కొంకటి తిరుపతి టిఆర్ఎస్ పార్టీ గణపురం గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు కొమ్మరాజుల మల్లయ్య, దళిత జన సమితి నంగురు మండల్ ఇన్చార్జి దేవులపల్లి నర్సింగ రావు, దళిత కుమ్మరి నాయకులు సంఘాలసి అనంతరం రఘుపతి గారు మరియు నంగురు మండల్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుగ్గిళ్ళ చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కృత్రిమ మేధస్సుతో భవిత

**ముగిసిన మూడు రోజుల శిక్షణ**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డిజిటల్ లెర్నింగ్ పై మూడు రోజుల గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ ముగిం పులో కోర్సు డైరెక్టర్, మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలు, కోర్స్ ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థు లకు ఎఐ కృత్రిమ మేధస్సు, పైథాన్, ఆడినో, యునో కోడింగ్ ఆధారిత విద్యను అందించడం కోసం ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థులకు విద్యాబోధనలో ఎంతగాను ఉపయోగపడుతుందన్నారు.పూర్వం పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అప్పటి గురువులు పండ్లు, కాయ గూరలు, జంతువులు, పక్షుల గురించి పాఠాలు చెప్పేప్పుడు పండ్లు, కాయగూరలను తెప్పించి వారికి చూపించేవారు. కూడికలు, తీసివేతలు చెప్పేప్పుడు గోలీలు, రాళ్లను తీసుకుని వివరిం చేవారు. అలా చెబితే పిల్లల మనసుకు హత్తుకు ంటుందన్న అంచనాతో అప్పట్లో బోధన కొనసాగేది పుస్తకాలు వచ్చాక ఉపాధ్యా యులు విద్యార్థులకు బాగా వివరిస్తున్నా కొంత మంది పిల్లలు అర్థం చేసుకోలేకపోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు చదవడమే రావడం లేదన్నారు. వీటన్నింటి పరిగణలోకి తీసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ విద్యా విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. ప్రస్తుతం పిల్లల్లో డిజిటల్ పాఠాలు చూడటం, వినడంపై విద్యార్థులు చాల ఆసక్తి చూపించారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్ లు వై. మాధవి, డి.ఉమారాణి, పి. జ్యోతి, సువర్ణ గారలు వ్యవహ రించారు. కార్యక్ర మంలో గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కృష్ణకాంత్ నాయక్, సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం, తావూరియా, ఉపేందర్, ప్రశాంతి, సంతోష్, స్పందన, శ్రీనివాస్ రెడ్డి, పండిత్రెడ్డి, రాంరెడ్డి, సునంద, పార్వతి, నాగ లత,పద్మ, వెంకట మహేశ్వర్, శేఖర్ రెడ్డి,పుష్ప పాల్గొన్నారు.

# అక్టోబర్ 15 లోపు టీచింగ్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్**

TELANGANA MINORITIES RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY (TMREIS)

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు కళాశాలల నందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు ఆసక్తి గల వారు అక్టోబర్ 15 లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎండి ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సత్తుపల్లి బాయ్స్ నందు జనరల్ టిజిటి ఇంగ్లీష్ నేలకొండపల్లి బాయ్స్ నందు జనరల్ జెఎల్ మ్యాథ్స్ స్త్రీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం బాలికల జూనియర్ కళాశాల నందు మ్యాథ్స్ కెమిస్ట్రీ బోటనీ జువాలజీ పోస్ట్ లు వైరా గర్ల్స్ నందు పిజిటి ఇంగ్లీష్ ఖమ్మం గర్ల్స్ నందు ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉందని అన్నారు.జెఎల్ పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పీజీ 50 శాతం మార్కులతో పాటు బీఇడీలో 50 శాతం మార్కులు టిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టు గ్రాడ్యుయేషన్ బీఇడి లో 50 శాతం మార్కులతో టెట్ తప్పనిసరి అని బోధన అనుభవం 3 సంవత్సరాలు ఉండాలని అభ్యర్థులు ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు.

అభ్యర్థుల తమ పూర్తి బయోడేటా విద్యార్హతల సర్టిఫికెట్ ఫోటో కాపీలు ఇతర పత్రాలతో సంబంధిత మైనారిటీ గురుకుల పాఠశాలలు కళాశాలల నందు అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 15 సాయంత్రం 4.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పిం చాలని షాట్ లిస్ట్ అయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు .నియామ కాలు పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తాత్కాలికంగా ఉంటాయని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోకండి



**వరంగల్, అక్షిత బ్యూరో:** స్థానిక సంస్థలలో బీసీలకు కల్పించే 42 శాతం రిజర్వేషన్ల ప్రయత్నాలను అడ్డుకోవద్దని కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య విజ్ఞప్తి చేసినారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జీవో నెంబర్ 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను అడ్డుకోటానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి కాబట్టి రిజర్వే షన్లను సాధించటానికి బీసీలు కూడా ఆ అడ్డుకునే ప్రయత్నాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.2013 లో, 2019లో, 2025 లో కూడా ఒకే వర్గానికి చెందిన వారు చట్టాలలో ఉన్న లోపాలను అడ్డం పెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని అభిప్రాయపడినారు.

వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తండు నాగయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించి రిజర్వేషన్ల సాధనకు సహాయ పడాలని విజ్ఞప్తి చేసినారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సాధనకి బిల్లు పెట్టినా సవరణ బిల్లు పెట్టినా జీవో జారీ చేసినా రిజర్వేషన్లు సాధించలేకపోయింది కాబట్టి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని అభిప్రాయ పడినారు. ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధనకి కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ పక్షాన భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడతామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బిసి టీచర్స్ అసోసియేషన్ కి చెందిన డాక్టర్ తిరునహరి శేషు, సుధీర్, వీరస్వామిసతీష్ రాజశేఖర్, చింతం ప్రవీణ్, రాజు, కళ్యాణి, సునీత, విజయకుమార్, సునీత , జోత్స్న, శ్రీధర్, గిరి, కిరణ్, కవిత, రాజేంద్రప్రసాద్, కుమార్ ,డాక్టర్ రమేష్, సదానందం, జె పి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు విధించిన స్టేను నిరసిస్తూ..



## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న

**తిరుమలగిరి ,అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న పిలుపుమేరకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కుల సంఘాల ఆధ్వర్యంలో పూలే బిఅంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలోని మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు, మరియు సామాజిక ఉద్యమ నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆ బిల్లును అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపి, అ బిల్లును గవర్నర్ పంపి రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా చూడాలని ఆ బిల్లును కేంద్రానికి పంపితే, కేంద్ర ప్రభుత్వం ఆ బిల్లుపై పార్లమెంటు లో చర్చించకుండా, నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. ఆ బిల్లును నిర్లక్ష్యం చేయవద్దు అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఎంతో ఒత్తిడి తెచ్చిన ఏ మాత్రం కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ గారికి పంపడం జరిగిందన్నారు. మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకొని వస్తే ఆర్డినెన్స్ కూడా పక్కకు పెట్టడం జరిగిందని, మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్లపై జీవో నెంబర్ 9 ని తీసుకుని వస్తే గవర్నర్ ఆ జీవోను కూడా పక్కకు పెట్టడం జరిగిందని అన్నారు.

స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ల జీవో 9ను రద్దు చేయాలని కోరుతూ రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయడంతో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం జరిగిందని, ఈ స్టే బీసీ వ్యతిరేక చర్యగా భావించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం జనాభా లెక్కల్లో కులాల వారిగా సేకరించి బీసీల యొక్క జనాభా 56.33% తేలిన చట్టబద్ధంగా కులగణన జరిగిన గాని, బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాల్లో పిటిషన్ వేయడం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఓసి జనాభా ఎనిమిది శాతం ఉన్న ఈడబ్ల్యూఎస్ 10% అమలుపరచడం జరుగుతుందని విషయంలో బీసీలు ఏ రోజు కూడా కోర్టులో పిటిషన్ వేయలేదని, బీసీల రిజర్వేషన్ల వచ్చేసరికి అగ్రవర్ణాలకు చెందినటు వంటి, కొందరు కోర్టులో పిటిషన్ వేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను, బీసీ కుల సంఘాలతో అఖిలపక్షాలను ఏర్పాటు చేయాలని, ఆ జీవో అమలు కావాలంటే రాష్ట్రంలో ఉన్నటువంటి బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షులు గవర్నర్ దగ్గర వెళ్లి బిల్లుపై చర్చించి బిల్లు ఆమోదం అయ్యే విధంగా చూడాలని కోరా రు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి బీసీల ఓట్లు కావాలంటే బీసీల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు తెలపడం కాదు బయట కూడా మద్దతు తెలిపితే మీ పార్టీకి తెలంగాణలో తిరిగే అవకాశం ఉంటదని అదే విధంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కూడా బీసీల పక్షాన పోరాడాలని లేకపోతే మీ రాజకీయ పార్టీలకు శంకరగిరి మాన్యాలు పట్టిస్తారని అన్నారు . బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు చేస్తున్న నిరసన ఆరంభం మాత్రమే భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసుకుంటూ పెద్ద ఎత్తున ఉద్యమం చేసి 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేదాకా పార్టీలను, జెండాలను, పక్కకు పెట్టి పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు,మాజీ కౌన్సిలర్లు ఒత్తుల శ్రీనివాస్, గిలకత్తుల రాము గౌడ్, చిర్రబోయిన హనుమంతు యాదవ్, సామాజిక ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కందుకూరి ప్రవీణ్, పనిగిరి మాజీ సర్పంచ్ గట్టు నరసింహారావు, సిపిఐ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి ఎల్లంల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల దానయ్య, సామాజిక ఉద్యమకారుల పత్తేపురం యాదగిరి, పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి చింతకింది సోమనారాయణ, తిరుమలగిరి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చింతకింది మురళి, తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షులు పులిమామిడి సోమన్న, పులిమామిడి బిక్షం, పులిమాటి వెంకన్న, జై భారత్ బీసీ సంఘం అధ్యక్షులు దుస్సారాం మూర్తి, ముదిరాజ్ సంఘం నాయకులు చింతకాయల సుధాకర్, సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం తిరుమలగిరి అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు, ముద్దంగుల యాదగిరి, కళాకారులు బూరుగుల ప్రభాకర్, మేరు సంఘం నాయకులు గూడూరు వెంకన్న, యాదగిరి,శ్యామల రమేష్, వెంకన్న, కడెం మల్లయ్య, చిలకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వివి విద్యాలయం పై ఎంఈఓకు ఫిర్యాదు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారికి ఆయన కార్యాలయం వద్ద బెస్ట్ అవైలబులిటీ స్కూల్ పథకం క్రింద ఎంపికైన విద్యార్థులను తరగతులకు సత్తుపల్లి వివి విద్యాలయం అనుమతించక పోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు సత్తుపల్లి పట్టణంలోని వాణి విద్యాలయం పై ఫిర్యాదు చేశారు. సుమారు 80 మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థులు బెస్ట్ అవైలబులిటీ పథకం కింద ఎంపిక కాబడి సత్తుపల్లి పట్టణంలోని వివి విద్యాలయానికి కేటాయించబడినారు. ఈ పాఠశాల యాజమాన్యం గత పది రోజుల నుండి ఈ విద్యార్థులను పాఠశాల తరగతులకు అనుమతించడం లేదు, దీనిపై పాఠశాల యాజమాన్యం వారిని అడుగగా గత మూడు సంవత్సరముల నుండి ఈ విద్యార్థులకు ప్రభుత్వము నుండి రావలసిన ఫీజులు రావడం లేదని అయినప్పటికీ ఇప్పటివరకు విద్యార్థులను పాఠశాలకు




అనుమతించాము అని పెద్ద మొత్తంలో ఫీజులు ఆగిపోతే ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ పాఠశాల నిర్వహణ కష్టంగా ఉన్నది అని అందువల్లనే ఈ విద్యార్థులను తరగతులకు అనుమతించలేక పోతున్నాము అన్నారని తెలియజేశారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారి పరిశీలించి బెస్ట్ అవైలబులిటీ స్కీమ్ క్రింద ఎంపిక కాబడిన విద్యార్థుల తరపున ప్రభుత్వం నుంచి పాఠశాలకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించుట కు మరియు విద్యార్థులను పాఠశాల తరగతులకు అనుమతించుట కు తగు చర్యలు తీసుకొని విద్యార్థులు పాఠశాల సంవత్సరము నష్టపోకుండా వారికి న్యాయం చేయాలని బెస్ట్ అవైలబులిటీ స్కూల్ పథకం క్రింద ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఫిర్యాదు లో కోరారు.

## మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కును అందించిన సీపీ



**వరంగల్, అక్షిత బ్యూరో:** రోడ్డు ప్రమాదం మరణించిన ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా 5లక్షల ప్రమాద బీమా చెక్కును కానిస్టేబుల్ భార్య కీర్తికి అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న పి. హతీరామ్ గత సంవత్సరం మే నెల 10వ తారీకున జరిగిన రోడ్డు ప్రమాదం కానిస్టేబుల్ హతీరామ్ మరణించాడు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున అందజేయాల్సిన బెనిఫిట్ల ను సకాలంలో అందజేసేందుకు తగు చర్య తీసుకోవాల్సిందిగా సీపీ అధికారులను అదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సూపరింటెండెంట్ యాకుబ్ బాబా, సహాయకుడు తులసి పాల్గొన్నారు.

## ఖమ్మం అర్బన్ పిఆర్టియు అధ్యక్షునిగా రవికిరణ్ ఎన్నిక



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం అర్బన్ మండల పిఆర్టియు సర్వసభ్య సమావేశంలో ఖమ్మం అర్బన్ పిఆర్టియు అధ్యక్షులుగా స్కూల్ అసిస్టెంట్( ఇంగ్లీష్) జెడ్ పి హెచ్ ఎస్ వెలుగుమట్ల( గొల్లగూడెం)లో పనిచేయుచున్న రవి కిరణ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా స్కూల్ అసిస్టెంట్ భౌతిక శాస్త్రం జెడ్ పి హెచ్ ఎస్ పాండురంగపురంలో పనిచేయుచున్న ఏ దర్గయ్య ఎన్నికైనారు. సహాధ్యక్షులుగా టి సహదేవ్ జడ్పిహెచ్ఎస్ మల్లెమడుగు కార్యదర్శిగా శ్రీ కె నాగరాజు ఎస్జిటి పిఎస్ కొత్తగూడెం ఎన్నికైనారు.ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను మరియు కార్యవర్గ సభ్యులను జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ ప్రధాన కార్యదర్శి రంగారావు అభినందించారు.

## శ్రీకనకదుర్గ కాళిమాత ఆలయంలో అమ్మవారి చీరల వేలం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గ కాళిమాత ఆలయంలో అమ్మవార్లకు భక్తులు సమర్పించిన చీరలను ఆలయ నిర్వహణ కమిటీ సభ్యుల అద్వర్యంలో శుక్రవారం తేది :10-10-2025 రోజు నుండి 13-10-2025 వరకు భక్తులు ఖరీదు చేసుకోవడానికి ఆలయ ప్రాంగణంలో అందుబాటులో ఉంటాయని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి చీరలను కొనుగోలు చేసుకోవచ్చునని అలాగే అమ్మవారి ఆశీస్సులను అందుకోగలరని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ అధ్యక్షులు రాచమల్ల కృష్ణ పటేల్ ఈ సందర్భంగా తెలియజేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# కరాటేతో ఆత్మ స్థైర్యం



**మెదక్, అక్షిత బ్యూరో:** కరాటేతో ఆత్మ స్థైర్యం సాధ్యమని ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ తెలిపారు. సదాశివపేట విజ్ఞాన్ మోడల్ పాఠశాలలో ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 17 విభాగంలో కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. పోటీలకు నిర్వాహకులుగా పిడి సతీష్ గౌడ్ నిర్వహించగా, ఈ పోటీలకు అబ్జర్వ లుగా పీడీలు రాజశేఖర్ అమృత్ చందర్ ప్రశాంత్ గౌడ్ నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి సుమారు 250 మంది బాలబాలికలు కరాటే పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలకు రిఫరల్ గా ఇంటర్నేషనల్ రిఫర్ సి చందర్ మోహర్ సంగారెడ్డి, కె శంకర్ గౌడ్ మాస్టర్ సదాశివపేట, మెదక్ కు చెందిన నాగేష్ ఈ పోటీలకు జడ్జిగా మహేష్ దత్తాత్రేయ చారి దినకర్ మల్లేశం రంజిత్ సిద్దు స్వామి సమీర్ భాగ్యరాజ్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి 24 మంది పాల్గొనడం జరుగుతుంది.

# సామాజిక సేవలో యువత ముందుండాలి

**ఎంజి యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి**



**నడిగూడెం, అక్షిత న్యూస్:** విద్యార్థులు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకునేందుకు జాతీయ సేవా పథకాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో ప్రజలను చైతన్యవంతం చేయాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి కోరారు. శుక్రవారం నడిగూడెం కే ఎల్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈకే పేట, ఈకేపేట తండా లలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం శీతాకాల శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. నేటి యువత దేశానికి భవిత అని ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తులో మంచి పునాది వేసుకోవాల న్నారు వారం రోజులపాటు గ్రామాల్లో పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొని వారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయ నాయక్ ఎంఈఓ బి ఉపేందర్రావు ఎస్సై అజయ్ కుమార్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు జాన్ పాషా, కే శ్రీధర్, మహేష్, వీరన్న, మదారు, సుజాత,మణి, నాగరాణి శైలజ , కాటమరాజు,పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొగాకు మానండి ప్రాణాన్ని కాపాడుకోండి

**పొగాకు వల్ల వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన**

**పొగాకు రహితం యువతకు చైతన్య దీపం**

**మానసిక ఆరోగ్యానికి పొగాకు ప్రధాన శత్రువు**

**పొగాకు మానితే తాగే వారి ప్రాణం నిలుస్తుంది**

**నికోటిన్ మత్తు మనిషి ప్రాణానికి ప్రమాదకరం**

**విద్యార్థులు పొగ వ్యసనాలకు బలి కావద్దు**

**మండల వైద్యాధికారి యనగందుల నాగరాజు**



**నాగారం అక్షిత న్యూస్ :-** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పొగాకు రహిత ఆరోగ్య యువత, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులకు పొగాకు వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను సమగ్రంగా వివరించారు. పొగాకు మన శరీరానికి మాత్రమే కాకుండా మన మనస్సుకు కూడా శత్రువే అని తెలిపారు. నికోటిన్ అనే రసాయనం మనసిక ప్రశాంతతను దెబ్బతీసి, మత్తు అలవాటుకు దారి తీస్తుందని, యువత ఈ ప్రమాదాన్ని అర్థం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిం చాలని సూచించారు. పొగాకు వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య సమస్యలు నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు పొగాకు వల్లే ఉత్పన్నమవుతాయని అన్నారు. అలాగే గుండెపోటు, అధిక రక్తపోటు వంటి హృద్రోగాలు, అస్తమా, బ్రాంకైటీస్ వంటి శ్వాసకోస సంబంధిత వ్యాధులు కూడా దీనివల్ల వచ్చే ప్రమాదం ఉందని తెలియజేశారు. పొగాకు వల్ల దంత క్షయం, దంతాలకు సంబంధించిన వ్యాధులు ఏర్పడడమే కాకుండా మానసిక ఆందోళన, ఆత్మవిశ్వాసం తగ్గడం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలియజేశారు. పొగాకు తాగే వ్యక్తి పక్కన ఉన్నవారు కూడా అదే రీతిలో దుష్ప్రభా వాలను ఎదుర్కొంటారని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఈ పొగ వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. మానసిక ఆరోగ్యానికి కూడా శారీరక ఆరోగ్యంతో సమాన ప్రాధాన్యత ఉందని అన్నారు. ఒత్తిడి, నిరాశ, మానసిక అస్థిరత వంటి సమస్యలను ఎదుర్కొన్నప్పుడే, మనిషికి సానుకూల దృక్పథం కలిగి ఉంటాడని,

వ్యాయామం, యోగా, స్నేహ పూర్వక సంభాషణలు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎం. విమలమ్మ, ఎం పి హెచ్ ఏ-ఎఫ్ నాగమ్మ, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ చారి, సోమాచారి, సిద్ధి రంగాచారి, ఉపాధ్యాయులు దీప, నిర్మల, వెంకన్న, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో మృతి చెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

**మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి.**

**జిల్లా కలెక్టర్ కు ఎసిపి కి వినతి పత్రాలు అందించిన మాలమహానాడు నాయకులు**

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** హుస్నాబాద్ మండలంలోని జిల్లాల గడ్డ గ్రామ సమీపంలో గల గురుకుల పాఠశాలలో అనుమాదాస్పదంగా మృతి చెందిన విద్యార్థి సానాది వివేక్ కుటుంబానికి న్యాయం చేయాలనీ, మృతుని బంధువులతో స్థానిక మంత్రి కార్యాలయం, కలెక్టర్ మరియు ప్రభుత్వ అధికారులను కలసి వినతిపత్రం ఇచ్చిన జాతీయ మాలమహానాడు నాయకులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (జిల్లెల్లగడ్డ) లో గత మంగళవారం రోజున 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సానాది వివేక్ క్లాస్ రూమ్ వరండా ముందు అనుమానాస్పదంగా మృతి చెందడంతో, మృతుడి శరీరంపై మరియు సంఘటన జరిగిన స్థలం వద్ద అలాగే ఉపాధ్యాయులు చెబుతున్న సమాధానానికి పొంతన లేకపోవడం వలన విద్యార్థి తల్లిదండ్రులు హత్యగా భావించి ఇచ్చిన ఫిర్యాదును పారదర్శక ంగా,వేగవంతం చేయాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈరోజు మృతుని కుటుంబ సభ్యులతో స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు , జిల్లా కలెక్టర్,ఏసీపీ ఆర్డీవో కు వినతిపత్రం



ఇవ్వడం జరిగిందని తెలిపారు తరువాత విద్యార్థి మృతుడు వివేక్ కు నివాళులు అర్పించి నిర్వహించిన ప్రెస్ మీట్ లో జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో పిల్లాడు భవిష్యత్తులో ప్రయోజకుడు అవుతాడని గురుకుల పాఠశాలలో చేర్పిస్తే పూర్తిగా అధ్యాపకుల నిర్లక్ష్యం వలన ఉద యం పూటనే క్లాస్ రూమ్ ఎదురుగా అనుమాదా స్పద స్థితిలో మృతి చెందడం, విద్యార్థి మృతి చెంది నాలుగు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విధులలో నిర్లక్ష్యం వహించి మృతికి కారణమైన ప్రధానో పాధ్యాయులపై గాని ఉపాధ్యాయులపై గాని ఎలాంటి చర్యలు తీసుకోకుండా, స్థానిక మంత్రి కూడా దళిత విద్యార్థి మృతి చెందిన ఘటన పట్ల పట్టించుకోకు ండా ఉన్నాడని, తక్షణమే స్పందించి బాధిత మృతుని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, ఈ మృతి పై జిల్లా కలెక్టర్ ఆధ్వ ర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని, ఇకముందు హాస్టల్లో ఎలాంటి సంఘట నలు జరగకుండా తగు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు స్థానికంగా ఉండి విద్యార్థుల పట్ల నియంత్రణతో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బాధిత మృతుడి కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు అనంతరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెన్న రాజు ఆధ్వర్యంలో వివేక్ చిత్రపటానికి పూలమాలవేసి నాయకులందరూ నివాళులర్పించారు.హుస్నాబాద్ జాతీయ మాలమహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నరాజు, జిల్లా మీడియా సెల్ ఇన్చార్జి జాల శ్రీనివాస్, హుస్నాబాద్ మండల నాయకులు దుంద్ర సుమన్, మ్యాకల శ్రీకాంత్,డ్యాగల సతీష్,సైదాపూర్ మండల నాయకులు వేరంగి సాయి కోహెడ మండల నాయకులు గుమ్మడి సాయి శ్రీరామ్ మరియు బాధిత మృతుడి బంధువులు బిళ్ళం రాములు బోజు కనుకయ్య బోజు నాని,బిళ్ళం కళ్యాణ్ సానాదుల మాధవన్ పులి రవి గద్దల రాకేష్, రాగుల కృష్ణ మరియు తదితర కుల బాంధవులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జోన్ పోలీసుల అదుపులో

# ముగ్గురు చైన్ స్నాచర్లు



### 71 గ్రాముల బంగారం , రెండు ద్వి చక్ర వాహనాలు , 3 మొబైల్ ఫోన్స్ స్వాధీనం

అక్షిత న్యూస్ / గాజులరామరం : మేడ్చల్ జోన్ పరిధిలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ ఘటనలకు చెక్ పెడుతూ పోలీసులు మరోసారి తమ దూకుడు చూపించారు. పేట్ బషీరాబాద్‌లోని మేడ్చల్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ కోటి రెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం యాదవ్, ఏసీపీలు శంకర్ రెడ్డి, బాల గంగి రెడ్డి కలిసి మీడియా ముందు వివరాలు వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో మూడు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, మొత్తం 71 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.చింతల్ నివాసి బూమయ్య (21), వృత్తి డెలివరీ బాయ్, అక్టోబర్ 7న సాయంత్రం గాగిల్లాపూర్ నారాయణాద్రి లేఔట్ వద్ద ఒక మహిళ మెడలో ఉన్న 25 గ్రాముల బంగారు మంగళసూత్రం లాక్కొని పారిపోయాడు. వెంటనే గాలింపు చేపట్టిన క్రైమ్ టీమ్ అక్టోబర్ 9న గండిమైసమ్మ వద్ద అతన్ని పట్టుకుని ఆభరణాన్ని రికవర్ చేసింది. బూమయ్య పై ఇంతకుముందు కూడా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదై ఉందని అధికారులు తెలిపారు. ఇక రెండో నిందితుడు నిరంజన్ రెడ్డి (27), వృత్తి జెప్టో డెలివరీ బాయ్, వికారాబాద్ జిల్లా వాసి కాగా ప్రస్తుతం కోంపల్లిలో నివసిస్తున్నాడు. వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసు కొని వెనుకనుంచి వెళ్లి గొలుసులు లాక్కోవడం అతని నేర పద్ధతి. అక్టోబర్ 7న రాత్రి మచ్చ బొల్లారం సిద్ధివినాయక్ నగర్‌లో ఒక మహిళ మెడలోని 16 గ్రాముల గొలుసు లాక్కొని పరారయ్యాడు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఆల్వాల్ పోలీసులు, సీసీఎస్, ఎస్ఓటీ బృందాలు ఐస్ ఫ్యాక్టరీ రోడ్ వద్ద అతన్ని అరెస్ట్ చేసి, బంగా రు గొలుసు, మొబైల్ ఫోన్, హీరో స్ప్లెండర్ ప్లస్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం, నిరంజన్ రెడ్డి ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై అప్పుల ఒత్తిడితో ఈ నేరాలకు పాల్పడ్డాడు.

మూడవ నిందితుడు అరుణ్ కుమార్, అన్నారం నివాసి. గృహ రుణం తీసుకుని ఇల్లు నిర్మించిన తర్వాత చెల్లింపులు చేయలేక అప్పులలో చిక్కుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తీర్చుకోవడానికి చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు. అక్టోబర్ 3న మధ్యాహ్నం జీడిమెట్ల డిపో సమీపంలోని అరోరా ఫార్మా ముందు ఒంటరిగా నడుస్తున్న వృద్ధ మహిళ మెడలోని 31.176 గ్రాముల పుస్తెలతాడు లాక్కొని పారిపోయాడు. సీసీటీవీ ఆధారంగా పోలీసులు అతన్ని గుర్తించి అరెస్ట్ చేసి, బజాజ్ పల్సర్ బైక్, హెల్మెట్, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తంగా ఈ మూడు కేసుల్లో పోలీసులు 71 గ్రాముల బంగారు ఆభరణాలు (దాదాపు 7 తులాలు), రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించగా, ఈ ఆపరేషన్‌లో దుండిగల్ సీఐ సతీష్, డీఐ బాల్ రెడ్డి, ఆల్వాల్ సీఐ ప్రశాంత్, డీఐ తిమ్మప్ప, సూరరం సీఐ సుధీర్ కృష్ణ తదితరులు కీలక పాత్ర పోషించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో చట్టం చేయాలి...

### గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న బీసీ బిల్లుపై వెంటనే సంతకం చేయాలి

### బీసీ సంఘాలు,పలు రాజకీయ పార్టీల డిమాండ్



వలిగొండ/ అక్షిత న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడం వెనక బిజెపి, ఆర్ఎంఎస్ ల కుట్ర దాగి ఉందని వెంటనే పార్లమెంట్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండలో బీసీ సంఘం ఆధ్వర్యం లో రాస్తారోకో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ, బీఎస్పీ, టిడిపి పార్టీలు మద్దతుగా పాల్గొన్నాయి.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలల క్రితం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చి అన్ని పార్టీల మద్దతుతో పార్లమెంటు మరియు గవర్నర్ ఆమోదానికి పంపించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా వ్యవహరిస్తున్న గవర్నర్ బిల్లుపై సంతకం చేయకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయకుండా అడ్డుకోవడం జరిగిందని ఈ విషయాన్ని మొత్తం సమాజం అర్థం చేసుకోవాలన్నారు ఒకవైపు బిజెపి అసెంబ్లీలో బీసీల బిల్లుకు మద్దతునిస్తూనే మరోవైపున ఆర్ఎస్ఎస్ కనుసనల్లో కొనసాగుతున్న కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వం బిసి బిల్లుకు ఆమోదం లభించకుండా పార్లమెంట్లో చట్టం చేయకుండా కుట్రపూర్తంగా వ్యవహరిస్తుందన్నారు బిజెపి ద్వంద వైఖరిని బీసీ ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న ఇద్దరు తెలంగాణ బిజెపి ఎంపీలతో పాటు మొత్తం ఎనిమిది మంది ఎంపీలు బీసీ 42 శాతం బిల్లుపై పార్లమెంట్లో కనీసం మాట్లాడకుండా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.

ఈ కార్యక్ర్ మానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, బిఎస్.పి జిల్లా నాయకులు గుండు కృష్ణ గౌడ్, తెలుగుదేశం మండల అధ్యక్షులు గంగాపురం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,మండల నాయకులు, చిలుగురి సత్తిరెడ్డి,బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కులు దుబ్బ దానయ్య, పల్లెర్ల రామచందర్ ,గర్దాసు నరసింహ, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర నాయకులు శీలం స్వామి,బత్తిని రవీందర్,పలు బీసీ సంఘాల నాయకులు బత్తిని లింగయ్య,కొండూరు భాస్కర్, కాసుల పెద్దులు,బొడిగె లింగస్వామి,బత్తిని నగేష్, గంగాపురం బుచ్చిబాబు, గర్దాసు మనోహర్, సుద్దాల సాయికుమార్,కొండూరు సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అయినాపూర్ గ్రామంలోనికి బస్సులు రావాలని ధర్నా

### గ్రామంలోపలికి బస్సులు రాక విద్యార్థులకు రెండు క్లాసులు మిస్ అవుతున్నాయి

### అన్ని బస్సులు విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సమయపాలన రూపొందించి విద్యార్థులకు న్యాయం చేయాలి

### అన్ని డిపోల బస్సులు గ్రామంలోనికి రావాలని సిపిఎం డిమాండ్

### సిపిఎం మండల నాయకులు తేల ఇస్తారీ




కొమురవెల్లి అక్షిత న్యూస్: జనగామ డిపో హుస్నాబాద్ డిపో ఉదయం సాయంత్రం వచ్చే బస్సులు గ్రామంలోనికి రావాలని ధర్నా ఎల్లమ్మ గుడి చౌరస్తాలో ధర్నా ఎస్ఎఫ్ఐ

మండల కార్యదర్శి కర్రోళ్ల లెనిన్ రాజ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తేలు ఇస్తారీ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఉదయం చేర్యాలకు పోయే విద్యార్థులు సుమారు వందమంది వరకు మరియు గ్రామ ప్రజలు సుమారు ఆఫ్ కిలోమీటర్ దూరం లోపలికి రావడానికి అంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిపో మేనేజర్లు స్పందించి గ్రామంలోపలికి బస్సులు వచ్చే విధంగా చూడాలని వారు అన్నారు.బస్సులు రానిచో విద్యార్థులను గ్రామ ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రభుత్వం పై పోరాటం చేయాల్సిన వస్తదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు పుల్లంపల్లి సాయిలు, సిపిఎం గ్రామ కార్యదర్శి కానాగుల రాజు, సున్నం యాదగిరి, పాశం చంద్రయ్య, దయ్యాల అనిల్,చందు, భరత్, ప్రణీత్, అజయ్ కుమార్, మధు, తదితర గ్రామ ప్రజలు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రజావాణి

### నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా అమలులోకి వచ్చిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాష్ట్ర హై కోర్ట్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసినందున ఈనెల 13 (సోమవారం)న ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించదల్చుకున్న వారు సోమ వారం వారి దరఖాస్తులను నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

శనివారం | 11 | అక్టోబర్ | 2025

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**ఆర్టీఐ సతీష్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) సామాన్యుడికి కొండంత ధైర్యమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అక్టోబర్ 09 గురువారం రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్టీఐ వారోత్సవాల్లో గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీఐ అమలులోకి వచ్చి 20 ఏళ్లవుతున్న సందర్భంగా తెలంగాణ సమాచార కమిషన్ (టీజీఐసీ) హ్యాండ్ బుక్, న్యూస్ లెటర్ని ఆవిష్కరించారు. ఆర్టిఐ వారోత్సవాల సమావేశానికి ఆర్టీఐ రక్షక్ సంస్థ టీం సభ్యులు వివిధ జిల్లాల నుండి ఈ కార్యక్రమానికి హాజరవడం జరిగింది. వారిని ఉద్దేశించి ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్టీఐ సతీష్ మాట్లాడుతూ..

ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజలకే ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. సమాచార హక్కు చట్టం పాలనలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచి, పారదర్శకతను, జవాబుదారీతనాన్ని అందిస్తుంది. ప్రజాస్వామ్య దేశాల్లో సమాచార హక్కు అనేది సామాన్యుడి చేతిలో వజ్రాయుధం. ప్రభుత్వ పాలన పారదర్శకంగా, జవాబుదారీతనంగా రూపొందడానికి, ప్రజలకు ప్రభుత్వ పని తీరు, విధానాలపై సమగ్రమైన అవగాహన కల్పించేందుకు సమాచార హక్కు చట్టం ఉపయోగపడుతుంది. తద్వారా ప్రభుత్వ పాలనలో అవినీతి అక్రమాలు తొలగి దేశం ప్రగతిపథం వైపు పయనిస్తుంది. ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపొందించి పరిపాలనా వ్యవహారాల్లో గోప్యతను నివారించి ప్రభుత్వ పాలన విధానాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుతమైన అవకాశమే సమాచార హక్కు. సమాచారాన్ని ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అయితే దాన్ని పొందడం పౌరుల హక్కు. ఇది ప్రభుత్వ పాలనలో బాధ్యతాయుత విధానానికి అవకాశాన్ని కల్పిస్తుందన్నారు.




అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ గారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ రక్షక్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర మహిళా శిశు రక్షణ అధ్యక్షురాలు సాత్విక రెడ్డి, రాపోలు లింగస్వామి, పగడల దేవయ్య, మామిళ్ళ సత్తిరెడ్డి, ఇప్పలపల్లి నరేందర్, లందగిరి సాయి, మరియు కండె వెంకట్, అఫ్తాబ్ అహ్మద్, సిలివేరు రమేష్, ఉదయ్, రోశనగరి యాదయ్య, బుగ్గ రాములు, అశోక్, వివిధ జిల్లాల నుండి కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదు

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీసీ రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి భారీ మూల్యం చెల్లించక తప్పదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి అన్నారు.నిన్న ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ బిల్లును 9 వ షెడ్యూల్లో చేర్చకుండా గవర్నర్ దగ్గర రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో పెట్టి ఈసీలకు తీరని అన్యాయం చేసినటువంటి బిజెపి పార్టీ ముమ్మాటికి బీసీల ద్రోహి అని వీరు రాబోయే ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు ధర్నాలు ర్యాలీలు చేయబోతున్నామని బీసీలకు ద్రోహం చేసిన ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ బీసీల నోటి కాడ కూడుని లాక్కున్న రాజకీయ పార్టీలని వదిలిపెట్టమని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మాట్లాడుతూ విద్య ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ల ద్వారా బీసీ బిడ్డల బతుకులు మారుతాయని ఎదురుచూస్తున్న బీసీలకు సాంకేతి కారణాలు చూపించి అన్యాయం చేస్తున్న రాజకీయ పార్టీలు పద్ధతి మార్చుకోవాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల్లో బీసీలు మీకు గుణపాఠం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు ప్రధాన కార్యదర్శి మసనం శివరామకృష్ణ నగర ఉపాధ్యక్షులు కేతేపల్లి నాగేశ్వరరావు ఉపాధ్యక్షులు అమృతం మల్లికార్జున్ కార్యదర్శి మసనం శివ నాగేశ్వరరావు కల్లూరు మండల ప్రధాన కార్యదర్శి మోడేపల్లి వెంకటాచారి యువజన విభాగం అధ్యక్షులు కూరపాటి సతీష్ మహిళా విభాగం నాయకురాలు చెన్న ఉమా తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యుడిగా బాధ్యతలు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం కోట్య నాయక్ తండ గ్రామపంచాయతీ ఇస్లావత్ నవీన్ సూర్యాపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యనిర్వాహక సభ్యుడిగా సభ్యుడిగా ఎన్నిక య్యారు ఎన్నిక కమిటీకి సహకరించిన గండూరి ప్రకాష్ , అధ్యక్షుడు నాగరాజు మరియు ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర కు ధన్యవాదాలు తెలుపుతూ గత ఐదు సంవత్సరాల నుంచి గ్రామీణ ప్రాంతంలో ఎన్నో క్రీడా కార్యక్రమాలు నిర్వహించి సమ్మర్ క్యాంపులు నిర్వహించి ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన క్రీడాకారులుగా తీర్చినందుకు దక్కిన గౌరవం అని భావిస్తూ ఇక ముందు తిరుమలగిరి మండలంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు.

## రసాయన శాస్త్రంలో కె.వి. గిరిజకు పీహెచ్ డీ...



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని కె.వి. గిరిజ డాక్టరేట్ కు అర్హత సాధించారు .ఫోటోల్యూమినిసెన్స్ అధ్యయనాలు, జీవసంబంధ కార్యకలాపాల కోసం అరుదైన భూమి డోప్డ్ నానోఫాస్ఫర్ పదార్థాల హైడ్రోథర్మల్ సంశ్లేషణ, లక్షణంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.వీ.నాగేంద్ర కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ అధ్యయనం ప్రకాశించే నానోమెటీరియల్స్ రంగానికి గణనీయంగా తోడ్పడుతుందని,వాటి ఆప్టికల్, బయోమెడికల్, చికిత్సా పద్ధతులను కూడా ప్రముఖంగా ప్రస్తావించినట్టు తెలిపారు.

హైడ్రోథర్మల్,సాల్వోథర్మల్ సంశ్లేషణ పద్ధతులను ఉపయోగించి,డాక్టర్ గిరిజ హెచ్ ఓ త్రి$^{+}$ట$^{+}$, ఎన్ డి 3ం, వై బి త్రీం, మరియు సీఈ 3ం, డాపిడ్ జిడిపిఓ 4, ఎల్ ఏ పి ఓ 4, మరియు జిడివియో4,వంటి పదార్థాలను అన్వేషించినట్టు ఆయన పేర్కొన్నారు.వాటి స్ఫటిక నిర్మాణం, కాంతి ప్రవర్తన,క్యాన్సర్ నిరోధక,బాక్టీరియా నిరోధక, శిలీంధ్ర నిరోధక కార్యకలాపాలతో సహా జీవ లక్షణాలను అంచనా వేసినట్టు తెలిపారు.ఆమె పరిశోధనలు స్టెఫిలోకాకస్, ఈ.కోలి,కాండిడా వంటి సాధారణ వ్యాధికారకాలకు వ్యతిరేకంగా బలమైన కాంతి పనితీరును, గుర్తించదగిన నిరోధక ప్రభావాలను వెల్లడించాయన్నారు. బయో-ఇమేజింగ్,వైద్యంలో వినియోగానికి పదార్థాల సామర్థ్యాన్ని నొక్కి చెబుతోందని తెలియజేశారు.ఆమె పరిశోధనా పత్రాలను స్కోపస్-ఇండెక్స్డ్ జర్నల్స్ లో ప్రచురించడం,ఆమె పనితీరుతో పాటు గీతం యొక్క వినూత్న,ప్రభావవంతమైన శాస్త్రీయ పరిశోధనకు నిబద్ధతగా నిలుస్తోందన్నారు.

డాక్టర్ గిరిజ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించండి.

**ఐలేని మల్లికార్జున్ రెడ్డి సుద్దాల చంద్రయ్య బిఆర్ఎస్ అధికార ప్రతినిధులు**

**మార్కెట్ కమిటీ సూపర్వైజర్ గంగారాం కు వినతి పత్రం అందజేత**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** పత్తి మరియు మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ సూపర్ వైజర్ సుద్దల గంగారాం కు బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రా లను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ

రైతులు అనేక పెట్టుబడులు కష్టపడి పండించిన పత్తి మొక్క జొన్న పంటలకు సరిఅయిన గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని బి ఆర్ యస్ పార్టీ డిమాండ్ చేస్తుందని సకాలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే మధ్య దాళారులు రైతుల అవసరా లు ఆసరాగా తీసుకొని పత్తి మరియు మొక్క జొన్న పంటలను తక్కువ ధరలకు కొనుగోలు చేసి రైతులను ఆర్థికంగా నట్టేట్ట ముంచు తున్నారు అదేవిధంగా హుస్నాబాద్ పట్టణం లో మెయిన్ రోడ్ లపై పంట కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసి ఇష్టరాజ్యాంగ వ్యవరిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు పాటించని ట్రేడర్స్ పై వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధికారులు చర్యలు తీసుకొవాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి సూరం పల్లి పర్శరాములు బి ఆర్ యస్ యూత్ విభాగం సీనియర్ నాయకులు పుల్లూరి శ్యామ్ మేకల వికాస్ యాదవ్ పాల్గొన్నారు.